ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 11.10.2025 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. న్యూఢిల్లీలో జరుగుతున్న ప్రత్యేక కృషి కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వ్యవసాయం అనుబంధ రంగాలలో 42 వేల కోట్ల రూపాయలకు పైగా విలువైన బహుళ ప్రాజెక్టులు, పథకాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు.
2. ప్రయాణీకుల సజావుగా రాకపోకలను సులభతరం చేయడానికి యాత్రి సువిధ కేంద్రాన్ని నిర్మించామని కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు.
3. సీనియర్ నేత లోకనాయక్ జయప్రకాష్ నారాయణ్, భారతరత్న నానాజీ దేశ్ ముఖ్ జయంతి సందర్భంగా ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ నివాళులర్పించారు.
4. న్యూఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరుగుతున్న టెస్ట్ మ్యాచ్ లో లో 2వ రోజు తొలి ఇన్నింగ్స్ లో భోజన విరామ సమయానికి భారత్ 4 వికెట్ల నష్టానికి 427 పరుగులు చేసింది.

--------------------

## PM-AGRI SECTOR SCHEMES

న్యూఢిల్లీలో జరురుగుతున్న ప్రత్యేక కృషి కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వ్యవసాయం అనుబంధ రంగాలలో 42 వేల కోట్ల రూపాయలకు పైగా విలువైన బహుళ ప్రాజెక్టులు, పథకాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారు. వ్యవసాయ రంగంలో రెండు ప్రధాన కార్యక్రమాలైన 'ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన, ఆత్మనిర్భరత పప్పుధాన్యాల మిషన్లను నరేంద్ర మోదీ ప్రారంభించారు. . ఈ సందర్భంగా ప్రధానమంత్రి రైతులతో

మాట్లాడారు. రైతు సంక్షేమం, వ్యవసాయ స్వావలంబన, గ్రామీణ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయాలన్న ప్రభుత్వ నిబద్ధతకు అనుగుణంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి వ్యవసాయం, పశుసంవర్ధకం, మత్స్య, ఆహార ప్రాసెసింగ్ రంగాలలో 5,450 కోట్ల రూపాయలకు పైగా విలువైన ప్రాజెక్టులను ప్రారంభించి, జాతికి అంకితం చేశారు. అలాగే, దాదాపు 815 కోట్ల రూపాయల విలువైన అదనపు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు.

**NSD**

----------------------------

**VAISHNAW- NDLS YSK**

కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఈరోజు న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌ను సందర్శించి కొత్తగా నిర్మించిన యాత్రి సువిధ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ... ప్రయాణీకుల రాకపోకలను సులభతరం చేయడానికి యాత్రి సువిధ కేంద్రాన్ని నిర్మించామని, ఇది స్టేషన్ చుట్టూ రద్దీని తగ్గించడంలో సహాయపడుతుందని వైష్ణవ్ అన్నారు. ప్రయాణికులు సులభంగా టిక్కెట్లు కొనుగోలు చేయడానికి స్టేషన్ లోపల ఉన్న అన్ని టికెటింగ్ కౌంటర్లను ఈ కేంద్రానికి మార్చామని ఆయన అన్నారు. ఆటోమేటిక్ టికెట్ వెండింగ్ మెషీన్లు, 150 కి పైగా టాయిలెట్లు, తాగునీటి డిస్పెన్సర్లు ప్రయాణీకుల సౌలభ్యం కోసం ఏర్పాటు చేసిన సౌకర్యాలలో ఉన్నాయని తెలిపారు. పండుగల సమయంలో ప్రయాణికుల రద్దీని తీర్చడానికి 76 ఇతర స్టేషన్లలో కూడా ఇలాంటివి నిర్మించనున్నట్లు వైష్ణవ్ చెప్పారు. రాబోయే దీపావళి, ఛత్ పూజ పండుగలను దృష్టిలో ఉంచుకుని 12 వేల ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేశామని రైల్వే మంత్రి తెలియజేశారు.

**Byte- Ashwini Vaishnaw**

**NSD**

----------------------------

**VP-PM-JAYAPRAKASH TRIBUTE**

ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు సీనియర్ నేత లోక్‌నాయక్ జయప్రకాష్ నారాయణ్ జయంతి సందర్భంగా నివాళులర్పించారు. పందొమ్మిదేళ్ల వయసులో జయప్రకాష్ నారాయణ్ నేతృత్వంలోని సంపూర్ణ విప్లవంలో చేరడం తనకు దక్కిన అదృష్టమని ఉపరాష్ట్రపతి సామాజిక మాధ్యమ పోస్ట్ లో పేర్కొన్నారు.

సాధారణ పౌరులకు సాధికారత కల్పించడంలో, భారత రాజ్యాంగ సమగ్రతను కాపాడడంలో జయప్రకాష్ నారాయణ్ పాత్రను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన సందేశంలో తెలియజేశారు. గుజరాత్, బీహార్‌లలో జయప్రకాష్ నారాయణ్ నేతృత్వంలోని ఉద్యమాలు దేశవ్యాప్తంగా సామాజిక-రాజకీయ మేల్కొలుపును ప్రేరేపించాయని మోదీ పేర్కొన్నారు.

**S/B - PM MODI**

**NSD**

-----------------------------

**VP-PM- NANAJI DESHMUKH**

ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు భారతరత్న నానాజీ దేశ్‌ముఖ్ జయంతి సందర్భంగా నివాళులర్పించారు. నానాజీ నిస్వార్థ సేవా సూత్రాలు నిజాయితీ, అంకితభావంతో దేశానికి సేవ చేయడానికి ప్రతి ఒక్కరినీ ప్రేరేపిస్తున్నాయని సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు. నానాజీ దేశ్‌ముఖ్ గ్రామీణాభివృద్ధి పేదల అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం చేశారని ఉప రాష్ట్రపతి అన్నారు.

నానాజీ దేశ్‌ముఖ్ ఒక దార్శనిక సామాజిక సంస్కర్త, దేశ నిర్మాత, స్వావలంబన, గ్రామీణ సాధికారత కోసం జీవితాంతం కృషి చేశారని అని ప్రధానమంత్రి అన్నారు. నానాజీ జీవితం అంకితభావం, క్రమశిక్షణ, సమాజ సేవకు నిదర్శనమని మోదీ అన్నారు.

**S/B - PM MODI**

**NSD**

-----------------------------

**PREZ-GUJARAT**

గుజరాత్‌లోని జునాగఢ్ జిల్లాలో ఆఫ్రికన్ మూలాలు కలిగిన ఆదిమ గిరిజన సమూహం అయిన సిద్ధి కమ్యూనిటీ సభ్యులతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నిన్న సంభాషించారు. ఈ సంభాషణ సందర్భంగా, రాష్ట్రపతి ముర్ము గిరిజన ప్రజలు విద్యను అభ్యసించి సాధికారత, పురోగతి సాధించాలని అన్నారు. ముఖ్యంగా దుర్బల గిరిజన సమూహం అయిన సిద్ధి గిరిజన సమాజం 72 శాతానికి పైగా అక్షరాస్యత రేటును సాధించడం పట్ల ద్రౌపది ముర్ము సంతోషం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి తెలుసుకోవాలని రాష్ట్రపతి కోరారు. కాగా ముందు రోజు రాష్ట్రపతి ముర్ము గిర్ సోమనాథ్ జిల్లాలోని ప్రసిద్ధ సోమనాథ్ ఆలయంలో ప్రార్థనలు చేశారు. గుజరాత్ లో మూడు రోజుల పర్యటన నిమిత్తం రాష్ట్రపతి గురువారం అక్కడికి చేరుకున్నారు.

**NSD**

----------------------------

**BIHAR-VP VISIT**

ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ఈరోజు బీహార్‌లో పర్యటిస్తున్నారు. ఈ పర్యటన సందర్భంగా, ఉపరాష్ట్రపతి సరన్ జిల్లాలో జయప్రకాష్ నారాయణ్ జయంతి సందర్భంగా ఆయన పూర్వీకుల గ్రామమైన సితాబ్ దియారాలో జయప్రకాష్ నారాయణ్ జాతీయ స్మారక చిహ్నం వద్ద నివాళులర్పిస్తారు.

**NSD**

----------------------------

**CANADIAN FM VISIT**

కెనడా విదేశాంగ మంత్రి అనితా ఆనంద్ రేపటి నుండి భారత్ లో పర్యటిస్తారు. వాణిజ్యం, ఇంధనం, భద్రతలో సహకారం గురించి చర్చించడానికి ఆమె విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్, వాణిజ్య మంత్రి పియూష్ గోయల్‌లను కలుసుకుంటారు. పెట్టుబడులు, ఉద్యోగ కల్పనలను ప్రోత్సహించడానికి ఆమె ముంబైలో వాణిజ్యవేత్తలను కూడా కలుసుకుంటారు.

**NSD**

----------------------------

**VIBRANT GUJARAT CONFERENCE**

గుజరాత్ లోని మెహ్సానాలో జరిగిన మొదటి వైబ్రంట్ గుజరాత్ ప్రాంతీయ సమావేశంలో 1,200 కు పైగా అవగాహన ఒప్పందాలపై సంతకం చేయడం ద్వారా ఉత్తర గుజరాత్ ప్రాంతంలో సుమారు 3.24 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడికి మార్గం సుగమమైంది. ఈ సందర్భంగా జరిగిన ముగింపు సమావేశంలో ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్  మాట్లాడుతూ... ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'వికసిత్ గుజరాత్ నుండి వికసిత్ భారత్' అనే దార్శనికతకు అనుగుణంగా, పారిశ్రామిక వృద్ధి కేంద్రంగా ఉత్తర గుజరాత్ సామర్థ్యాన్ని ఈ సమావేశం ప్రదర్శించిందని అన్నారు. రెండు రోజుల పాటు జరిగిన ఈ సమావేశంలో 70 కి పైగా దేశాల నుండి 440 మంది అంతర్జాతీయ ప్రతినిధులు సహా 29 వేల మందికి పైగా ప్రతినిధులు పాల్గొన్నారు. 170 MSMEలు, స్టార్టప్‌లతో పాటు 410 మందికి పైగా ప్రదర్శనకారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**NSD**

----------------------------

**DAY TEST CRICKET**

న్యూఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరుగుతున్న రెండో టెస్ట్ లో 2వ రోజు తొలి ఇన్నింగ్స్‌లో భోజన విరామ సమయానికి భారత్ 4 వికెట్ల నష్టానికి 427 పరుగులు చేసింది. ఓపెనర్ యశస్వి జైస్వాల్ 175 పరుగులు చేశారు. ప్రస్తుతం కెప్టెన్ శుభ్ మన్ గిల్ 75 పరుగులు, ధ్రువ్ జురెల్ 7 పరుగులతో క్రీజు లో ఉన్నారు.

**NSD**

----------------------------

**ISRAEL-HAMAS CEASEFIRE**

అమెరికా మధ్యవర్తిత్వంతో ఇజ్రాయెల్-హమాస్ యుద్ధాన్ని ముగించే ఒప్పందంలో జరిగిన కాల్పుల విరమణ అమల్లోకి రావడంతో, వేలాది మంది పాలస్తీనియన్లు ఉత్తర గాజాకు తిరిగి వెళ్లారు. ఇజ్రాయెల్ దళాలు గాజాలోని కొన్ని ప్రాంతాల నుండి ఉపసంహరించుకున్నాయని, పాలస్తీనా సాయుధ సమూహం హమాస్ మిగిలిన ఇజ్రాయెల్ బందీలను విడుదల చేయడానికి 72 గంటల కౌంట్‌డౌన్ ప్రారంభించిందని అమెరికా రాయబారి స్టీవ్ విట్‌కాఫ్ అన్నారు. 48 మంది బందీలు ఇప్పటికీ గాజాలో ఉన్నారని, వారిలో 20 మంది సజీవంగా ఉన్నారని భావిస్తున్నారు. హమాస్ సోమవారం నాటికి మిగిలిన బందీలందరినీ విడుదల చేస్తుందని ఇజ్రాయెల్ అధికారులు తెలిపారు.

**NSD**

----------------------------

**IMD WEATHER**

కర్ణాటక, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకల్‌లోని కొన్ని ప్రాంతాలలో ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. కేరళ, మహే, ఆంధ్రప్రదేశ్, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపురలోని కొన్ని ప్రాంతాలలో రేపటి వరకు మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

**NSD**

----------------------------

**VP-NANAJI TRIBUTE**

Vice President C.P Radhakrishnan paid tribute to Bharat Ratna Nanaji Deshmukh on his birth anniversary today. In a social media post, Mr Radhakrishnan said, Nanaji's principles of selfless service continue to inspire everyone to serve the nation with honesty and dedication. He added that Nanaji Deshmukh dedicated his life to rural development and

upliftment of the poor. The Vice President further expressed hope that Nanaji's legacy will continue to guide the nation towards building a prosperous and equitable India. Mr Radhakrishnan also paid floral tribute to Nanaji Deshmukh at the Vice-President's Enclave.

## PM-NANAJI DESHMUKH

Prime Minister Narendra Modi paid homage to Bharat Ratna Nanaji Deshmukh on his birth anniversary today. In a social media post, the Prime Minister said that Nanaji Deshmukh was a visionary social reformer, nation builder, and lifelong advocate of self-reliance and rural empowerment. Mr Modi also said that Nanaji's life was an embodiment of dedication, discipline, and service to society. He added that contributions of Nanaji to rural development and nation building will continue to inspire generations.

## VP-PM-JAYAPRAKASH TRIBUTE

Vice President CP Radhakrishnan and Prime Minister Narendra Modi today paid tribute to veteran leader Loknayak Jayaprakash Narayan on his birth anniversary. In a social media post, the Vice President said that he was privileged to join the Sampoorna Kranti or total revolution led by Jayaprakash Narayan at the age of nineteen. He described Jayaprakash Narayan as a visionary leader committed to democratic values, civil liberties, and the empowerment of people. The Vice President said, Narayan's life will continue to inspire generations to work for social change through peaceful and democratic means. The Prime Minister in his message, also highlighted Jayaprakash Narayan's role inempowering ordinary citizens and protecting the integrity of India's Constitution. Mr Modi remembered him as one of India's most fearless voices of conscience and a tireless champion for democracy and social justice. He also noted that the movements led by Jayaprakash Narayan in Gujarat and Bihar inspired a socio-political awakening across the country.

## DAY TEST CRICKET

In Cricket, India were ______ for ________ against West Indies in their first innings on Day 2 of the second Test at the Arun Jaitley Stadium in New Delhi when reports last came in. Opener Yashasvi Jaiswal made a valuable contribution of 175 runs.

Earlier, the Hosts resumed their play at the overnight score of 318 for two.

On day one, Jaiswal steered India to 318 scoring unbeaten 173. Sai Sudharsan contributed a well-crafted 87, while KL Rahul added 38.

Indian captain Shubman Gill had won the toss and chose to bat on a black-soil pitch, considered favourable for batting.

Team India is aiming for a clean sweep of the two-match series following their decisive victory in the opening match at Ahmedabad.

**IMD WEATHER**

The India Meteorological Department (IMD) has forecast heavy to very heavy rainfall very likely at isolated places over South Interior Karnataka, Tamil Nadu, Puducherry and Karaikal today. Parts of over Kerala, Mahe, Andhra Pradesh, Nagaland, Manipur, Mizoram and Tripura are also expected to receive moderate to heavy rainfall till tomorrow. The weather agency further predicted thunderstorms accompanied with lightning and gusty winds very likely at isolated places over Gangetic West Bengal and Odisha for today. Meanwhile, the IMD has issued a warning for fishermen in the Bay of Bengal region due to squally weather conditions till tomorrow.

**BIHAR-VP VISIT**

Vice-President, C P Radhakrishnan will be on a day-long visit Bihar today. During his visit, the Vice President will pay homage to great leader of the Sampoorna Kranti Loknayak Jayaprakash Narayan on his birth anniversary at his ancestral village of Sitab Diara in Saran district. Mr Radhakrishnan will also offer floral tributes at the Lok Nayak Jayaprakash Narayan National Memorial. He will also visit Prabhavati Pustakalaya, named after wife of Lok Nayak Jayaprakash Narayan, in Sitab Diara.

**SWATI MP-II 11.10.2025**

**ISRAEL-HAMAS CEASEFIRE**

Tens of thousands of Palestinians headed back to the heavily destroyed northern Gaza Strip, as a US-brokered ceasefire came into effect in a deal that raised hopes for ending the Israel-Hamas war. US envoy

Steve Witkoff said, Israeli troops have finished withdrawing from parts of Gaza, starting a 72-hour countdown for Palestinain armed group Hamas to release all remaining Israeli hostages. Israeli officials say 48 hostages are still in Gaza, including 20 who are believed to be alive. Hamas will release all of the remaining hostages by Monday.

The agreement also allows unrestricted entry of humanitarian aid into the Strip. According to the UN official, the United Nations has given the green light by Israel to begin delivering scaled-up aid into Gaza.

As part of the deal outlined by Mr. Trump, Israel will also release dozens of Palestinian prisoners in exchange for the release of the Israeli hostages. <><><>

**SAKSHI/NET/0743 HRS**

**VIBRANT GUJARAT CONFERENCE**

Over 1,200 Memorandums of Understanding (MoUs) were signed during the first Vibrant Gujarat Regional Conference held in Mehsana paving the way for an estimated 3.24 lakh crore rupee investment in the North Gujarat region.

Addressing the valedictory session, Chief Minister Bhupendra Patel said the conference showcased North Gujarat's potential as an industrial growth hub, in line with Prime Minister Narendra Modi's vision of 'Viksit Gujarat to Viksit Bharat'.

The two-day conference witnessed participation from over 29,000 delegates, including 440 international representatives from more than 70 countries.

More than 410 exhibitors, along with 170 MSMEs and startups, took part in the event, with 160 B2B and 100 B2G meetings enhancing trade and partnership opportunities. <><><>

**APARNA KHUNT/AHMEDABAD/MAIL/0737 HRS.**

**TRIPTI DP-I 11-10-2025**

**VAISHNAW- NDLS YSK**

Union Minister of Railways Ashwini Vaishnaw visited the New Delhi Railway Station today and inspected the newly constructed Yatri Suvidha

Kendra. Talking to reporters, Mr Vaishnaw said, the Yatri Suvidha Kendra has been built to facilitate smooth movement of passengers and it will help reduce congestion around the station. He said, all ticketing counters located inside the Station have been shifted to this Kendra to facilitate passengers to buy tickets easily. Automatic ticket vending machines, over 150 toilets and drinking water dispensers are among the facilities installed for the convenience of passengers. Mr Vaishnaw said, such permanent holding area will also be constructed in 76 other Stations to cater to passengers rush during festivals. The Railway Minister also informed that a record number of special trains have been planned in view of the coming festivals of Diwali and Chhath Puja. He said, out of 12 thousand special trains, around 10 thousand 700 trains have been notified.

**( Byte- Ashwini Vaishnaw)**

<><> Anand / Shivang 1130

**TRIPTI DP-II 11.10.25**

**CANADIAN FM VISIT**

Canadian Foreign Minister Anita Anand will be on a visit to India from tomorrow. She will meet External Affairs Minister Dr S. Jaishankar and Commerce Minister Piyush Goyal to discuss cooperation in trade, energy, and security. She will also meet business leaders in Mumbai to promote investment and job creation. The visit comes amid efforts to rebuild strained India-Canada relations, following recent high-level engagements and diplomatic appointments. It will also aim to strengthen ties under Canada’s Indo-Pacific Strategy.

From India the Canadian Foreign Minister will travel to Singapore and China.

**NANDINI/IANS/1139**

TRIPTI DP-1 11/10/2025

**DAY PM-AGRI SECTOR SCHEMES**

Prime Minister Narendra Modi Prime is attending a special Krishi programme at the Indian Agricultural Research Institute in New Delhi. During the programme, Mr Modi will launch, inaugurate and lay the foundation stone of multiple projects and schemes worth over 42,000 crore

rupees in the agriculture and allied sectors. Mr Modi will unveil two major initiatives in the agriculture sector, 'PM Dhan Dhaanya Krishi Yojana' and 'Mission for Aatmanirbharta in Pulses with an outlay of more than 35 thousand crore rupees

The Prime Minister will also interact with farmers. The programme highlights the government's continued commitment to farmer welfare, agricultural self-reliance, and strengthening of rural infrastructure. On the occasion, the Prime Minister will also inaugurate and dedicate to the nation, projects valued at over 5,450 crore rupees in the agriculture, animal husbandry, fisheries, and food processing sectors, while laying the foundation stone for additional projects worth around 815 crore rupees. Ahead of launching projects and schemes for agriculture and allied sectors, Prime Minister Narendra Modi offered floral tributes  tribute to Loknayak Jayaprakash Narayan on his birth anniversary.

**<><> Saklen/ Ph/ Anand 1156**